

రొడ్డాంపై నుంచి వెళ్తున్న వరద(ఫైల్)



ప్రస్తుతం నిర్మించిన కల్వర్టు

# తీరిన పొరండ్ల వాసుల వెతలు

తిమ్మాపూర్ మండలం పొరండ్ల గ్రామ శివారులోని పెద్దచెరువు మత్తడి దుంకితే రొడ్డాంపై నుంచి వరద వెళ్లి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయేవి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామస్తులు మానకొండూర్ మీదుగా రాకపోకలు సాగించేవారు. గ్రామస్తులు ఇబ్బందులు తెలుసుకున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రూ.5 లక్షలు మంజూరు చేయగా, రొడ్డాంపై కల్వర్టు నిర్మించారు. వరద ఎంత వచ్చినా రాకపోకలకు ఇబ్బందులు ఉండవని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు సర్పంచ్ రెడ్డి త్రివేణి-తిరుపతిరెడ్డి, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

-తిమ్మాపూర్, జూలై 19

# వ్యవసాయంపై అవగాహన లేని రేవంత్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

- కాంగ్రెస్ అంటేనే కరెంటు కట్
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

సైదాపూర్, జూలై 19: వ్యవసాయంపై అవగాహన లేని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎన్ని గంటల కరెంటు అవసరమో తెలువదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రాయికల్ రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంటు కట్ అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్ని గంటలు ఇచ్చారో ప్రజలందరికీ తెలుసు అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంటు చాలు అని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటలు కరెంటు, ఎరువులు, విత్తనాలు, పెట్టుబడి సాయం, రైతు బీమా వంటి పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా, మూడు పంటలకు సాగు నీరందించే బీఆర్ఎస్ కావాలో రైతులు తేల్చుకోవాలని కోరారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చంద శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సర్పంచులు బత్తుల కొమురయ్య, కొత్త రాజిరెడ్డి, మ్యాకల శిరీష-ముకుందరెడ్డి, రేగుల సుమలత-అశోక్, అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, దిశ కమిటీ సభ్యులు ఓరుగంటి దేవేంద్ర, ప్యాక్స్ డైరెక్టర్లు చాడ ప్రకాశ్‌రెడ్డి, బొమ్మగాని రాజు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు

రామడుగు, జూలై 19: రామడుగు మండలం రంగశాయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సాతర వివేకానంద తన పుట్టిన రోజును పురస్కరించుకొని హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివేకానందకు కేటీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.


మంత్రి కేటీఆర్‌తో వివేకానంద


నీటితో కళ కళ లాడుతున్న ఎల్ ఎండీ రిజర్వాయర్

# ఎల్ ఎండీకి జలకళ

తిమ్మాపూర్, జూలై 19: ఎల్‌ఎండీ రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో పెరుగుతున్నది. 24 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌లో ఈనెల మొదటి వారం వరకు 7.34 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఈనెల 7న శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి 10316 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా 8.305 టీఎంసీలకు పెరిగింది. తిరిగి రెండు రోజులుగా శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి 9090 క్యూసెక్కుల నీళ్లు వస్తుండడంతో ప్రస్తుతం 9.541 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. కాగా, కాకతీయ కెనాల్ ద్వారా ఈనెల 25 నుంచి నీటిని విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

# రైతుల మేలు ఓర్వలేని రేవంత్‌రెడ్డి


మాట్లాడుతున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూలై 19: రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి వారి బతుకులకు భరోసా కల్పిస్తుంటే ఓర్వలేని రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంటు చాలు అని మాట్లాడడం విడ్డూరంగా ఉందని మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చల్లూరు రైతు వేదికలో బుధవారం రైతు సదస్సు ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగు నీరు, కరెంట్ లేక పంటలు ఎండిపోయి రైతన్నలు విలవిలలాడినా పాలకులు పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో రైతుల కోసం సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించి, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పెట్టుబడి సాయం, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. అధికార దాహంతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రోజులు వస్తాయని తెలిపారు. మహారాష్ట్ర నుంచి 27 మంది సర్పంచులు వచ్చి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మాకెందుకు 24 గంటల కరెంట్ ఇస్తలేరని మాట్లాడారని తెలిపారు. 3 గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా.. 3 పంటలకు సాగు నీరందించే కేసీఆర్ కావాలా.. మతతత్వ పార్టీ కావాలా రైతులు ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో హుజూరాబాద్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కోర్కల్ గ్రామంలో జరిగిన పోచమ్మ బోనాలకు హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సర్పంచులు పొదిల జ్యోతి-రమేశ్, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, బండ సుజాత-కిషన్‌రెడ్డి, పింగిలి కోమల్‌రెడ్డి, పోతుల నర్సయ్య, మర్రి వరలక్ష్మి-స్వామి, ఎంపీటీసీల ఫోరం జిల్లా, మండలాధ్యక్షులు సంజీవరెడ్డి, వీరారెడ్డి, ఎంపీటీసీ సవిత-మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు రాంగోపాల్‌రెడ్డి, చరణ్, శంకర్, దేవయ్య, నారాయణ, రాజయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే పొలం బాట

- లింగంపల్లిలో రైతులు, కూలీలతో మాటామంతీ
- ప్రభుత్వ పథకాలపై పాటపాడిన మహిళా కూలీలు
- వారితో కలిసి నాట్లు వేసిన సుంకె


పొలంలో నారు వేస్తున్న ఎమ్మెల్యే

గంగాధర, జూలై 19: ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుండగా, బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పొలం బాట పట్టారు. క్షేత్రస్థాయిలో చేను, చెలకల వెంట తిరిగారు. లింగంపల్లి గ్రామంలో వరి నాట్లు వేస్తున్న రైతులు, మహిళా కూలీల వద్దకు వెళ్లి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మహిళలు బతుకమ్మ పాటల రూపంలో పాడగా, ఎమ్మెల్యే మురిసిపోయారు. '24 గంటల కరెంట్ ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలా..? 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా..?' అని ఎమ్మెల్యే ప్రశ్నించగా.. 24 గంటల కరెంటు, రైతు బంధు, కల్యాణలక్ష్మి ఇచ్చే కేసీఆర్ కావాలని, 3 గంటల కరెంటు సరిపోతుందన్న రేవంత్‌రెడ్డికి బుద్ధి చెబుతామని మహిళలు స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను రద్దు చేసేందుకే కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతున్నదని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. అనంతరం మహిళలతో కలిసి వరి నాట్లు వేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు దూలం శంకర్‌గౌడ్, తోట నాంపెల్లి, వడ్లూరి ఆదిమల్లు, గడ్డం స్వామి, గంగాధర సంపత్, రవి పాల్గొన్నారు.

## 26 నుంచి ఎల్ ఎల్ బీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, జూలై 19: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎల్ఎల్‌బీ 4వ, 6వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 26 నుంచి ప్రారంభమవుతాయని యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా 4వ సెమిస్టర్ పరీక్షలు 26 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు, 6వ సెమిస్టర్ పరీక్షలు 27 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ఉంటాయని వివరించారు.










